ప్రజాజ్యోతి
కామారెడ్డి
నిజామాబాద్
బుధవారం । 19 । ఫిబ్రవరి । 2025 । పేజీలు: 6

## నేడే ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



5

# డుమ్మా కొడితే చర్యలు

సమయపాలన పాటించాలి...
చెత్తను మున్సిపల్ వాహనము లో తరలించాలి..
టైంపాస్ చేస్తే కుదరదు..
జిల్లా జనరల్ ఆస్పత్రిపై కలెక్టర్ సీరియస్..
జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 18.** వచ్చామా పోయామా అంటూ టైం పాస్ చేస్తే కుదరదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రభుత్వ పాఠశాలల బడి పిల్లలకు నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షల శిభిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. డాక్టర్లు డుమ్మా కొడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆస్పత్రి ప్రతి సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రింద జిల్లాలో ఇప్పటికే 3580 మంది విద్యార్థులకు కంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఆయా పిల్లలకు మరోసారి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన కళ్ల జోళ్ళు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, టెక్రియాల్ కే.జి.బి.వి. పాఠశాల విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కామారెడ్డి లో 200 మంది, బాన్సువాడ ఏరియా ఆసుపత్రి లో 150 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలోని సిబ్బంది, డాక్టర్ల హాజరు రిజిస్టర్ లను, బయో మెట్రిక్ అటెండెన్స్‌లను కలెక్టర్ పరిశీలించారు. డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధులకు సకాలంలో హాజరై హాజరు రిజిస్టర్ లో సంతకాలు చేయాలని తెలిపారు. అనంతరం మెన్స్ వార్డ్, డయాలసిస్ , ఐ.సి.యు., కంటి శస్త్ర చికిత్సల గదులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడి ఆరోగ్యం ఎలా వుంది, ..మిగతా 2లో

## తాగు, సాగునీరు, విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలి

వీ.సీ ద్వారా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దిశానిర్దేశం



2

## వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతి కుమారి



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 18.** రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం ..మిగతా 2లో



## విగ్రహ ఏర్పాటు స్థలంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ఫిర్యాదు చేసిన గ్రామస్థులు

2

# డుమ్మా కొడితే చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**

ఎప్పుడు చేరారు, వైద్య సదుపాయాలు ఎలా వున్నాయి అని అడిగి తెలుసుకున్నారు. రోజువారీ చెత్తను మున్సిపల్ వాహనంలో తరలించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫరీదా బేగం ను ఆదేశించారు. ఆసుపత్రిలో నీటి కోసం సంపు ను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, గార్బేజ్ నిల్వ లను ప్రతీ రోజు తీసుకవెల్లివిధంగా ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్ర శేఖర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.వెంకట్, ఆసుపత్రి డాక్టర్లు రాంసింగ్, కంటి వైద్య నిపుణుడు లింబాద్రి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ఏర్పాటు స్థలంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని వాడి గ్రామంలో ఏర్పాటు చేయదలచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు స్థలంపై జిల్లా కలెక్టర్ కు మంగళవారం గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు వివరాల ప్రకారం... గ్రామంలో నూతనంగా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు గత కొంతకాలంగా వివాదం చోటు చేసుకోవడంతో సోమవారం ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నే ప్రభాకర్,డిఎస్పీ శ్రీనివాసులు,తహసిల్దార్,ఎస్సై గ్రామానికి చేరుకొని వివాదమును పరిష్కరించకుండా ఏకపక్షంగా వ్యవహరించి గ్రామస్తులతో చర్చించకుండా ఒక స్థలమును కేటాయించి అక్కడ ముగ్గు పోసి విగ్రహం ఏర్పాటు చేయమని గ్రామస్తులు తెలిపారు.గ్రామంలో అధికారులు కేటాయించిన స్థలం అందరికీ ఆమోదయోగ్యంగా లేదని గ్రామస్థులకు ఇబ్బందిగా ఉంటుందని అధికారులు గుర్తించిన స్థలంలో కాకుండా మరొక స్థలంలో ఏర్పాటు చేయడం కోసం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి అందరికీ ఆమోదయోగ్యమైన స్థలమును నిర్ణయించి విగ్రహం ఏర్పాటు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి

**మొదటి పేజీ తరువాయి...**


కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలోని 860 హాబిటేషన్స్ ఉండగా, 17 హాబిటేషన్సలో త్రాగునీటి సమస్య ఉందని, ఆయా గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా అయ్యే విధంగా చూడాలని తెలిపారు. పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలపై అధికారులు స్పందించి రేజాయిన్డర్ జారీ చేయాలని తెలిపారు. బోర్ వెల్స్ లను మరమ్మత్తులు చేయించాలని తెలిపారు. రేషన్ కార్డుల వెరిఫికేషన్ కు సంబంధించి రోజువారీ రిపోర్టులు సమర్పించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, నీటిపారుదల శాఖ సిఈ రవి, మిషన్ భగీరథ ఎస్ఈ రాజేంద్ర కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.




# తాగు, సాగునీరు, విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, ఫిబ్రవరి 18 : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎక్కడ కూడా తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి సూచించారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే, సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ మంచినీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, రబీ పంటలకు సాగు జలాలు, సేద్యపు రంగంతో పాటు గృహ, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ, వేసవికాలం సమీపిస్తున్న దృష్ట్యా తాగునీటి సరఫరాను అనునిత్యం నిశితంగా పర్యవేక్షించాలని, ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు.





జలాశయాలలో నీటి నిల్వలు అందుబాటులో ఉన్నందున వేసవిలో నీటి ఎద్దడి నెలకొనకుండా, లీకేజీలకు తావులేకుండా మంచినీటి సరఫరా వ్యవస్థను పటిష్టపర్చాలని సూచించారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యల పరిష్కారానికై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ 18005994007 ద్వారా కూడా ప్రజలు తాగునీటి సమస్య గురించి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏర్పడే ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి క్రమం తప్పకుండా సమాచారం సేకరించాలని కలెక్టర్లకు సూచించారు. అన్ని పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలకు మిషన్ భగీరథ జలాలను సరఫరా చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానికంగా అందుబాటులో ఉన్న జల వనరులను వేసవి సీజన్ చివరలో వినియోగించుకునేందుకు వీలుంటుందని అన్నారు. పట్టణాలలో ఏర్పడిన నూతన కాలనీలు, చివరి ఆవాస ప్రాంతాలలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. అదేవిధంగా రబీ పంటలు చేతికందే వరకు సాగు నీటి వసతి కల్పించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ సాగర్ ప్రాజెక్టు ద్వారా ఆయా జిల్లాలలోని నిర్దేశిత ఆయకట్టుకు ఇప్పటివరకు ఎన్ని తడులు నీటిని అందించారు, ఇంకా ఎన్ని తడులు అందిస్తారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాగునీటి అక్రమ వినియోగాన్ని నిలువరించేందుకు వీలుగా పోలీసు, రెవెన్యూ అధికారులతో సమన్వయము పెంపొందించుకుని కాల్వల వెంబడి నిఘా ఉంచాలని, తద్వారా చివరి ఆయకట్టు వరకు సాగు జలాలు అందేలా కృషి చేయాలన్నారు. సాగు, తాగునీటి పథకాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న మార్చి, ఏప్రిల్, మే మాసాలలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశాలు ఉన్నందున ముందస్తుగానే ప్రణాళికలు రూపొందించుకుని వ్యవసాయానికి, గృహావసరాలకు, పరిశ్రమలకు కోతలు లేకుండా నాణ్యమైన కరెంటు సరఫరా చేయాలని సూచించారు. రాష్ట్ర అవసరాలకు సరిపడా విద్యుత్ ఉత్పాదకత ఉన్నందున, సరఫరా లోపాలను సవరించుకుని ఆయా రంగాలకు కోతలు లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. కాగా, సాగుకు యోగ్యమైన వ్యవసాయ భూమి కలిగి పంటలు పండిస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా కింద ఆర్థిక తోడ్పాటును అందించేందుకు చొరవ చూపాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన గ్రామ సభలు, ఇతరత్రా మార్గాల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను సత్వరమే పూర్తిచేసి, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ అయ్యేలా వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయించాలని సూచించారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పక్కాగా మెనూ అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముత్యంపేటలో ఎల్లమ్మ దేవికి బోనాలు

కామారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి (దోమకొండ) ఫిబ్రవరి 18. దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవికి గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాలను ఊరేగింపుగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో, శివసత్తుల నాట్య నృత్యంలతో రేణుక ఎల్లమ్మ దేవికి బోనాలను గ్రామ పురవీధుల నుండి ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు. కోరుకున్న కోరికలు తీర్చాలని అమ్మవారిని వేడుకున్నారు. 19న బుధవారం జాతర చక్కర తీర్థం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.ం








# గంజాయి అక్రమ రవాణా

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 18. నిజామాబాద్ నుండి కామారెడ్డికి నిషేధిత గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్నారన్న సమాచారంతో కామారెడ్డి రూరల్ సీఐ రామన్, దేవునిపల్లి ఎస్ఐ రాజు లు తమ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ఎన్ హెచ్ 44 బైపాస్ రామారెడ్డి బ్రిడ్జి వద్దకు వెళ్లి తనిఖీ నిర్వహించగా ఒక కారు, మోటారు సైకిల్ పై గంజాయి తరలిస్తున్న అయిదుగు వ్యక్తులు రాథోడ్ రవి, దేవుని పృథ్వీ, సయ్యద్ సాజిద్, నిట్టూరు సిద్ధార్థ రావు, పసులోటి భాను చందర్ లని పట్టుకుని విచారించగా అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు వారు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి 445 గ్రాముల గంజాయి, నాలుగు మొబైల్ ఫోన్స్, ఒక స్కూటీ ,ఒక కారు స్వాధీనపర్చుకొని వారిని రిమాండ్ కు తరలించారు. ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్న కామారెడ్డి రూరల్ సీఐ ఎస్. రామన్, దేవునిపల్లి ఎస్సై జి.రాజు , క్రైమ్ టీం సిబ్బంది రవికిరణ్, రామస్వామి,పిసి బాలకృష్ణ, హోమ్ గార్డ్ రాజులను జిల్లా ఎస్పీ, కామారెడ్డి సబ్ డివిజనల్ పోలీసు అధికారి చైతన్య రెడ్డిలు అభినందించారు.

# వాహనాలతో పాటు సరైన ధ్రువపత్రాలు ఉండాలి

## మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్




కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (మాచారెడ్డి) ఫిబ్రవరి 18. మాచారెడ్డి మండలంలోని సిరిసిల్ల రోడ్డులో వాహనాలను తనిఖీ చేయడం జరిగిందని మాచరెడ్డి ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించి, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా విధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండలాన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ తాగి వాహనాలు నడపరాదనీ, ఈ కార్యక్రమంలో మాచారెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హత్య చేసి కాల్చివేసిన అగంతకులు...



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 18. కామారెడ్డి జిల్లాలో దారుణం జరిగింది లింగంపేట్ మండలం బానాపూర్ అడవి ప్రాంతంలో పోచయ్య 70 అనే వ్యక్తిని హత్య చేసి కాల్చి దహనం చేశారు ఈ ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది పోచయ్య స్వగ్రామం పిట్లం మండలంలోని బోలపల్లి గ్రామం అని తెలిసింది పిట్లం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోచయ్యను హత్య చేసింది పరిచయస్తులేనని గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది వారు ఇచ్చిన సమాచారంతోనే హత్య జరిగిన ప్రాంతంలో అనవాళ్లను సేకరించారు.




# గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

తాడ్వాయి ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి : చిట్యాల గ్రామంలో గ్రాడ్యుయేట్ ఓటర్ల బిజెపి బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్ గెలుపు కోసం ఆదరించాలని బిజెపి నాయకులు కోరారు. మండలంలోని అన్ని గ్రామాల లో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ ,పత్తి రమేష్ ,బిజెపి నాయకులు పాల్గొన్నారు.




# హైదరాబాద్‌కు తరలిన ఆర్ఎంపీ, పీఎంపీలు

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 18 జుక్కల్ నియోజకవర్గంలోని ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నియోగికావర్గంలోని ఆర్ఎంపీ, పీఎంపీలు మంగళవారం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ఆత్మీయ గౌరవ సభలో పాల్గొనడానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమం హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో సుధాకర్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.




# తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (బిబిపేట్) ఫిబ్రవరి 18. బిబిపేట మండల కేంద్రంలోని తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూల రవీంద్రారెడ్డి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించరు. ఈ స్వయం పరిపాలన దినోత్సవం లో ప్రధానోపాధ్యాయురాలుగా పదవ తరగతి విద్యార్థిని కుమారి అక్షయ, ఉప ప్రధానోపాధ్యాయురాలుగా కుమారి వసంత వ్యవహరించారు. రోజంతా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠశాలను నిర్వహించారు. ఉపాధ్యాయులుగా విద్యార్థులు తమ అనుభవాలను మధ్యాహ్నం జరిగిన సమావేశంలో వెల్లడించారు. ఉపాధ్యాయులు బోధన అభ్యసనలో ఎంత కష్టతరమో తెలుసుకున్నామని విద్యార్థులందరూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## ప్రతి గ్రామంలో త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

**తాడ్వాయి ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి** తాడ్వాయి మండల పరిషత్ లోని ప్రజా పాలన కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే లో ఇప్పటివరకు నమోదు చేసుకోలేని వారు ఈనెల 28వ తారీకు వరకు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఇంటి టాక్స్ వసూలు చేయాలని సూచించారు. అనంతరం తాడ్వాయి లోని నర్సరీని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారాం, ఎంపీడీవో సాజిద్ అలీ, ఏపీవో సవిత, పంచాయతీ సెక్రెటరీ బాలు ,గ్రామీణ ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.




## పాఠశాలలలో పిల్లలపై జరిగే లైంగిక దాడులను అరికట్టే దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి

### సీనియర్ సివిల్ జడ్జ్ అండ్ సెక్రెటరీ పి. నాగరాణి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 18.** పాఠశాలలలో పిల్లలపై జరిగే లైంగిక దాడులను అరికట్టే దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లాలోనే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న ఫోక్సో చట్టం పైన ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయులకు విద్యార్థినులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘ ఆడిటోరియంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి సీనియర్ సివిల్ జడ్జ్ అండ్ సెక్రెటరీ పి. నాగరాణి, విచ్చేసి పొక్సో చట్టం, స్కూల్లో టీచర్ యొక్క బాధ్యతలను వివరిస్తూ, స్కూల్స్ లలో ఇటువంటి సంఘటనలు ఎదురైతే కోర్టులో రిపోర్ట్ చేయాలని బాధితుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, కోర్టులలో ఫ్రెండ్లీ ప్రొసిజర్స్ ఫాలో అవడం జరుగుతుందన్నారు. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ కి బ్యాడ్జెస్ ప్రధానం చేశారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ వి.విక్టర్ మాట్లాడుతూ తెలం గాణలో మొదటిసారిగా ప్రొటెక్షన్ ఆఫీసర్లను మన కామారెడ్డి జిల్లాలోనే నియమించడం జరిగిందని, పిల్లల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోనీకుట్టి జార్జ్, చైల్డ్ ప్రొటెక్షన్ స్పెషలిస్ట్, యూనిసెఫ్ – తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎ. ప్రమీల , కామారెడ్డి జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ జె. స్రవంతి, కామారెడ్డి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు డి.స్వర్ణలత, కామారెడ్డి జిల్లా బాల రక్షాభవన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిచ్కుందలో గృహ నిర్మాణం విషయంలో గొడవ





### తన స్థలాన్ని కబ్జా చేశారు అంటూఓ వ్యక్తి ఆరోపించగా నేనెవరి స్థలాన్ని కబ్జ చేయలేదు అంటూ గృహ నిర్మాణదారు వివరణ

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (బిచ్కుంద) ఫిబ్రవరి 18.** కబ్జాదారుల చెర నుంచి తమ భూమిని కాపాడాలని బాధితుడు గడ్డం సాయిలు మరియు వారి కుటుంబం మీడియా ఎదుట ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వారి ఇంటి వద్ద అక్రమంగా నిర్మిస్తున్న భవనం వద్ద రసాభాస జరగడంతో బాధితుడు గడ్డం సాయిలు మీడియా ఎదుట తన గోడు వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా గడ్డం సాయిలు మాట్లాడుతూ%ొ% మండల కేంద్రంలోని బాన్సువాడ బిచ్కుంద ప్రధాన రహదారిని ఆనుకుని సర్వే నెంబర్ 15లో ఆరు గుంటల స్థలాన్ని ఉమాదేవి భర్త: లక్ష్మణరావు అనే వ్యక్తి కబ్జా చేశాడని, దీనిపై ఆయన్ను అడగడం జరిగింది కాగా ఈనెలలో గతవారం రోజుల క్రితం నుండి మా భూమిలో భవనం నిర్మిస్తున్నాడని తెలిసి, వెళ్లి ప్రశ్నించగా సదరు గృహ నిర్మాణదారుడు (ఉమాదేవి భర్త: లక్ష్మణరావు) మాట్లాడుతూ తాను ఎవరి స్థలాన్ని కబ్జా చేయలేదని తన వద్ద గత డెబ్బై సంవత్సరాల నుండి ఇప్పటివరకు కూడా స్థలానికి సంబంధించిన అన్ని పేపర్లు తన వద్ద ఉన్నాయని చట్టపరంగా విచారణకు ఎప్పటికైనా సిద్ధంగా ఉన్నానని ఒకరి స్థలాన్ని కబ్జా చేసుకుని నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం తనకు ఏమాత్రం లేదని తెలపడం గమనార్హం.

# గుడి గంటల రాజరాజేశ్వర ఆలయానికి విరాళం అందజేత

**రామారెడ్డి ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** రామారెడ్డి మండల కేంద్రం పోసానిపేట గ్రామంలోనిశ్రీ రాజరాజేశ్వర గుడిగంటల దేవాలయం ప్రాంగణంలో మరుగుదొడ్ల నిర్మాణానికి తమ వంతు సహాయంగా 30 వేల రూపాయలను ఇవ్వడానికి ముందుకు వచ్చిన వంగాల శ్రీనివాస్, బండి నరసింహులు 11 వేల రూపాయలు, తెడ్డు ఎల్లయ్య పదివేల రూపాయలు, విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు నారెడ్డి మహిపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బండి పోచయ్య, ఉపాధ్యక్షులు రవి, సెక్రెటరీ పెద్ద భాస్కర్ రెడ్డి, కోశాధికారి నరేష్ గుప్తా,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయాలి

## ఎంపీడీఓకు వినతి పత్రం అందచేసిన పంచాయితీ కార్యదర్శులు

**(ప్రజాజ్యోతి)అర్సి జుక్కల్ ఫిబ్రవరి 18 :** పిట్లం మండల కేంద్రములో ఎంపిడిఓ కారయాలయంలో పంచాయతి కార్యదర్శులు నిధులు విడుదల చేయాలని ఎంపిడిఓ కమలాకర్ కు వినతి పత్రం అందజేశారు.గ్రామపంచాయతీలో రోజువారి కార్యకలాపాలు సాగాలన్న, గ్రామాల్లో గ్రామపంచాయతీ పరిధిలోని ఏమైనా మౌళిక వసతుల ఏర్పాటు చేయాలన్న గ్రామపంచాయతీలో నిధులు లేకపోవడంతో కార్యదర్శులం అనేక ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. గ్రామపంచాయితీలో గత సంవత్సరం ఫిబ్రవరి పంచాయితీ పాలకవర్గాల కాలపరిమితి ముగియడంతో గ్రామపంచాయతీ అవసరాల కోసం ఖర్చు పెట్టడానికి కూడా డబ్బులు లేకపోవడంతో దుకాణదారుల నుండి ఉద్దెర తీసుకోని వచ్చి గ్రామపంచాయతీ అవసరాలను తీర్చామని ఇప్పుడు వారికీ సమయానికి బిల్లులు చెల్లిచలేమని దాంతో తీవ్ర మానసిక, ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాము అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీల్లో నిధులు లేనందున పరిపాలని పరంగా.. మౌళిక వసతుల పరంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఇప్పటివరకు తాము ఖర్చు చేసిన పంచాయితీల పెండింగ్ బిల్లులు ఈనెల 28 లోగా ఇప్పించగలరని



వినతి పత్రంలో పేర్కొన్నారు. నిధులు విడుదల చేయనియెడలి గ్రామ పంచాయతీ నిర్వహణ చేయలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామా పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేడే ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

**ఆర్.రామ్మూర్తి MA**

రామారెడ్డి ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) మహారాష్ట్రలోని పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర శివనేరి కోటలో షాహాజీ, జిజియాబాయి దంపతులకు జన్మించాడు.వీరు మహారాష్ట్రలోని వ్యవసాయం చేసుకునే భోస్లే కులానికి చందినవారు. శివాజీ తల్లి జిజియాబాయి యాదవ క్షత్రియ వంశమునకు చెందిన ఆడ పడుచు.శివాజీకి ముందు పుట్టిన అందరూ మృతి చెందగా ఆమె పూజించే దేవత అయిన శివై పార్వతి పేరు శివాజీకు పెట్టింది.



## చత్రపతి శివాజీ బిరుదు....

జూన్ 6, 1674న రాయఘడ్ కోటలో వేద పఠనాల మధ్య,శివాజీని,క్షత్రియరాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ 'ఛత్రపతి ' అని బిరుదును ప్రదానం చేసారు. కొన్నాళ్ళకు 50,000 బలగంతో దక్షిణ రాష్ట్రాల దండయాత్రచేసి వెల్లూరు, గింగీలను సొంతం చేసుకున్నాడు. 27 ఏళ్ళపాటు యుద్ధాలలో గడిపి హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచి సువిశాల మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన ఛత్రపతి శివాజీ.శివాజీ పెద్దకొడుకయిన శంభాజీ తర్వాత రాజ్యాన్ని చేపట్టి మొఘలులను సమర్థవంతంగా ఎదుర్కొని పరిపాలించాడు.

## పరిపాలన విధానం...!

యుద్ధతంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు. మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠమయిన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేసాడు. ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటు పడ్డాడు.

## శివాజీ వ్యక్తిత్వం....!

సుదీర్ఘ యుద్ధ కాలంలో లెక్కలేనన్ని యుద్ధాలు చేసినా ఎన్నడూ పవిత్రస్థలాలను ధ్వంసం చేయలేదు. యుద్ధంలో ఓడిపోయిన శత్రువుల రాజ్యంలో ఉన్న యుద్ధం చేయలేనివారికి, స్త్రీలకు, పసివారికి సహాయం చేసాడు.ఒకసారి శివాజీ సైనికాధికారి ఒక చిన్న ముస్లిం రాజును ఓడించి అతడి అందమయిన కోడలును తీసుకొచ్చి శివాజీ ముందు ప్రవేశపెట్టాడు. శివాజీ ఆమెతో "నా తల్లి కూడా మీ అంత అందమయినది అయిఉంటే నేను కూడా అందంగా ఉండేవాడిని" అంటూ ఆమెను తల్లిలా గౌరవించి కానుకలతో ఆమె రాజ్యానికి పంపించాడు. శివాజీ లౌకిక పాలకుడు. శివాజీ అన్ని మతాలకు అనుకూలంగా ఉండి, అన్ని మతాల ప్రజలను బాగా చూసుకునేవాడు. ముస్లింలకు వ్యతిరేకంగా అనేక తిరుగుబాట్లు చేసినప్పటికీ ఆయన పాలనలో ముస్లింలు తగిన విదంగా గౌరవించబడ్డారు.అనేక మసీద్ లు నిర్మించిన హిందూ పాలకుడు.నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడం, తాను చేస్తున్న పనిపట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయన అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచాయి. భారతదేశాన్ని ఎందరో రాజులో ఏలినప్పటికీ ఈ లక్షణాలే శివాజీని గొప్పరాజుగా చేసాయి.

## చత్రపతి శివాజీ సైన్యం...!

మరాఠా సామ్రాజ్యం ముగిసేవరకు శివాజీ ఏర్పాటు చేసిన సైనిక వ్యవస్థ నిలిచి ఉండేది.పటిష్ఠమయిన నౌకా దళాన్ని, ఆశ్వికదళాన్ని ఏర్పాటు చేసాడు. ఎనిమిది నెలలు పంటలు పండించే రైతులు కూడా నాలుగు నెలలు యుద్ధ నైపుణ్యాలను నేర్చుకోవడం శివాజీ విధానాలను అద్దం పడుతుంది. కేవలం సైనికులే కాక సంఘంలోని అన్ని వర్గాలవారు కోటను పరిరక్షించేవారు. మరణించే నాటికి శత్రువులందరూ వెనుకాడే విధంగా లక్ష సైన్యాన్ని తయారు చేసిన సమర్థుడు శివాజీ.

## చత్రపతి కోటలు...!

మరణించేనాటికి 300 కోటలు శివాజీ ఆధీనంలో ఉండేవి. కొండలపైన ఉన్నత సాంకేతిక విలువలతో దుర్భేధ్యమయిన కోటలను నిర్మింపచేయడంలో శివాజీ ప్రపంచ ఖ్యాతి పొందాడు. నాసిక్ నుండి మద్రాసు దగ్గర ఉన్న జింగీ వరకు 1200 కిలోమీటర్ల మధ్య ఈ 300 కోటలునిర్మించబడ్డాయి.మతసామరస్యం,శివాజీ భవానిదేవి భక్తుడు. శివాజీ తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా చూసేవాడు. కేవలం గుళ్ళు మాత్రమే కాకుండా ఎన్నో మసీదులు కట్టించాడు. శివాజీ సైన్యంలో మూడొంతులు ముస్లిములు. ఎందరో ముస్లిములు ఉన్నత పదవులు నిర్వహించారు. హైదర్ ఆలీ ఆయుధాల విభాగానికి, ఇబ్రహీం ఖాన్ నావికాదళానికి, సిద్ది ఇబ్రహీం మందుగుండు విభాగానికి అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. శివాజీకి సర్వ సైన్యాధ్యక్షులు దౌలత్ ఖాన్, సిద్ధిక్ అనే ఇద్దరు ముస్లింలు! శివాజీ అంగ రక్షకులలో అతిముఖ్యుడూ, అగ్రా నుంచి శివాజీ తప్పించుకోటానికి సహాయపడిన వ్యక్తి మదానీ మెహ్తర్ కూడా ముస్లిమే!

## శివాజీ చివరి ఘట్టం...!

యుద్ధతంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు. మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠమయిన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేసాడు. ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటు పడ్డాడు. అని చరిత్ర చెబుతున్న సారాంశం.



# నేడే చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (దోమకొండ) ఫిబ్రవరి 18. దోమకొండ లో నేడే చత్రపతి శివాజీ జయంతి నిర్వహిస్తున్నట్లు చత్రపతి శివాజీ సేవాదళ్ ప్రతినిధులు తెలిపారు. 16 సంవత్సరాల వయస్సులో కత్తి పట్టి యుద్ధం చేసిన మహా వీరుడు,యుద్ధంలో ఎత్తుకు పై ఎత్తు వేయగల ధీరుడు, మహిళల క్షేమం కోరే మహానుభావుడు, సతీ సహగమనాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి ఆడవాళ్లతో అన్నయ్య అనిపించుకున్న ఆదర్శప్రాయుడు,అతనే శివాజీ రాజే బోంస్లె, సనాతన ధర్మాన్ని నిలబెట్టడానికి హిందూమతం పేరుమీద కోటలు నిర్మించి భ్రమరాంభా అమ్మ వారి కటాక్షంతో హైందవ సామ్రాజ్యన్ని స్థాపించిన పరాక్రమశాలి చత్రపతి శివాజీ, శివాజీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం విగ్రహం వద్ద జయంతి ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. మండల యువకులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.



# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి మరొకరు పరిస్థితి విషమం



ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 18 పిట్లం మండల శివారులో ఎన్ఎచ్ - 161 పై మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ఘటనలో ఓ మహిళ మృతి చెందగా...మరొకరి పరిస్థితి విషమంగా ఉంది.అంతర్గామా గ్రామం సిర్గాపూర్ మండలంకు చెందిన గైని సంగయ్య తండ్రి బాగయ్య వయసు 50 సంవత్సరాలు కులం ఎస్సీ మాల వృత్తి వ్యవసాయం తన భార్య అయిన గైని శకుంతల వయసు 45 సంవత్సరాలు కలిసి అంతర్గామా నుండి పెద్ద కొడపగల్ గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యంలో పిట్లం గ్రామం దాటిన తర్వాత అవేజ్ ఇటుక బట్టిల వద్ద ఎన్ హెచ్ 161 పైన తనకు వెనుకవైపు ఉండి వస్తున్న బొలెరో వాహనం అతివేగ వచ్చి సంఘయ్య యొక్క బైక్ను వెనుక వైపు నుండి ఢీకొట్టగా బైక్ మీద ఉన్న సంగయ్య అతని భార్య శకుంతల కింద పడగ శకుంతల అక్కడికక్కడే మరణించినది అని,సంగయ్యకు బలమైన గాయాలు అయినాయని సంగయ్య కొడుకు అయిన సతీష్ కుమార్ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేశామాని ఎస్సై రాజు తెలిపారు.



# కళాశాలకు సౌండ్ సిస్టంను విరాళంగా అందజేసిన విద్యార్థులు

**నాగిరెడ్డిపేట్ ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలోని ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు సౌండ్ కాలం రెండు సెట్లను (ఆహుజా) కంపెనీకి చెందినవి విరాళంగా అందజేశారు.ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు విరాళాలు సేకరించి 18,500 రూపాయల విలువ గల రెండు సెట్లను కొనుగోలు చేసి మోడల్ స్కూల్, కళాశాలకు అందజేశారు. ఈ సెట్ వల్ల కళాశాలలో నిర్వహించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, సాహిత్య పోటీలు నిర్వహించడానికి ఎంతో ఉపయోగ పడుతుందని ప్రిన్సిపాల్ రాం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్కే డిగ్రీ కళాశాలలో ఘనంగా రామకృష్ణ పరమహంస జయంతి వేడుకలు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 18.** ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రామకృష్ణ పరమహంస జయంతి వేడుకలను ఆర్కే డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. వారి చిత్ర పటానికి పూలమాల వేసి పూజించారు. పూజ్య రామకృష్ణ పరమహంస ప్రముఖ శిష్యుడు స్వామి వివేకానందాను ఎట్లాగైతే తీర్చిదిద్ది, ప్రపంచానికి అందించారో, అదే విధంగా గత 22 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం విలువలతో కూడిన ఉత్తమ విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును ఉత్తమమైన రీతిలో తీర్చిదిద్దుతున్నామని ఆర్కే సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగరాజు హాజరై ఐబీఎం కంపెనీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సెమినార్ ను పరిశీలించి, మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి విద్యార్థి వారి వారి నైపుణ్యాలకు అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఏఐలో తగిన రీతిలో శిక్షణ తీసుకుంటే వారి కెరియర్ ఉత్తమంగా ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే కరస్పాండెంట్ డా. జైపాల్ రెడ్డి, డాక్టర్ నాగరాజు, ఐబీఎం ప్రతినిధి ప్రతీక్, ప్రిన్సిపల్స్ సైదయ్య, దత్తాత్రి, నవీన్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, గంగాధర్, శంకర్, వైస్ ప్రిన్సిపల్స్, ఏవో, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# శివాజీ విగ్రహానికి రూ 4.50 లక్షలు

## విరాళంగా అందజేసిన మాజీ ఎంపీపీ దంపతులు

**ప్రజా జ్యోతి ఆర్సీ జుక్కల్ ఫిబ్రవరి 18:** పెద్దకొడపగల్ మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయతీ భవనం దగ్గర ఏర్పాటు చేయనున్న చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి మాజీ ఎంపీపీ ప్రతాపరెడ్డి-జ్యోతి దంపతులు నాలుగు లక్షల 50 వేల రూపాయలు విరాళం అందజేశారు. దాదాపు రెండు లక్షల రూపాయల వ్యయంతో శివాజీ మహారాజ్ గద్య నిర్మిస్తున్నామన్నారు. అందజేయగా ఆయన సతీమణి ప్రభుత్వ ఉపాధ్యాయులు అరుణ జ్యోతి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం కొరకై రెండున్నర లక్షలు విరాళంగా మంగళవారం నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ దంపతులు బజరంగ్దళ్ కార్యకర్తలు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు ముందుకొచ్చినందుకు వారిని అభినందించారు అదేవిధంగా గతంలో కూడా అంజనీ గ్రామానికి చెందిన కొందరు యువకులు శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు 50వేల రూపాయలు ఇచ్చామని అదేవిధంగా ఏ గ్రామంలో అయినా కుల మతాలకు అతీతంగా ఎటువంటి కార్యక్రమాలు చేసిన తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని వారు తెలిపారు. అనంతరం మాజీ ఎంపీపీ దంపతులను బజరంగ్ దళ్,శివాజీ కమిటీ వారు సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రమేష్,ప్రేమ్ సింగ్,తానాజీ,పండరి,శివాజీ, సాయికుమార్,శ్రీనివాస్ గౌడ్,దత్తు,శ్రీకాంత్, నవీన్, ఉదయ్ గౌడ్, గ్రామయువకులు పాల్గొన్నారు.